

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 147 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 24, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# భారతదేశ భద్రతకు భంగపాటు





ఉగ్రవాదుల ఊచకోత

అన్యం పుణ్యం ఎరగని సామాన్యుల ప్రాణాలను తీశారు

మొన్న పుల్వామా నేడు ఫల్గాం

ఉగ్రవాదుల దాడులకు కారణాలేంటి

టూరిస్టులకు భద్రత కల్పించ లేనప్పుడు లోనకెందుకు అనుమతించారు

అడవుల్లో... కొండల్లో...ఆర్మీ సిబ్బంది కొరత ఎందుకు పెరిగింది

370 జీవో ఎత్తేసినప్పుడు కేంద్రం ఎంత అప్రమత్తంగా ఉండాలి

భద్రత బలగాల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం

ఉగ్రవాదులు నేరుగా టూరిస్ట్ ప్రాంతంలోనికి ఎలా చొరబడ్డారు

దాడులు ప్రతిదాడుల పేర్ల మీద దేశ భద్రత అంటూ పిలుపునిస్తున్నారు

అసమర్థపు పాలన వల్లే దాడులు సంభవిస్తున్నాయి

భారత రక్షణ బలగాలు ఉగ్రవాదులను ఊచకోత కోయాలి

ఉగ్రవాదుల దాడిని మతాలకు అండగట్టకండి

భారత సరిహద్దుల్లో ఉగ్రవాదుల దాడులు కొత్తేం కాదు..

రక్షణ చర్యల్లో ప్రభుత్వాలు పూర్తి విఫలం."

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

మొన్న పుల్వామా నేడు ఫల్గాం దాడులు భారత దేశ సరిహద్దుల భద్రతలను రక్తసిక్తంతో ముంచివేశాయని డాక్టర్ బరిగెల శివ తీవ్ర మనోవేదనను గుర్తుకు చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దాడులకు కారణాలేమిటో కేంద్ర ప్రభుత్వం తక్షణం పసిగట్టి కఠినాతి కఠినంగా వ్యవహరిస్తూ దాడులకు కారకులైన ఉగ్రవాదులను కిరాతకంగా హతమార్చాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంలో కలుపుతూ 370 జీవోను రద్దు చేసినప్పుడు సరిహద్దు భద్రత వలయాన్ని కట్టుదిట్టం చేయాల్సింది అన్నారు. దానికి భిన్నంగా ఆర్మీ జవాన్ ఉద్యోగ ఖాళీల కొరత 1,80,000 మంది మూడు సంవత్సరాలలో పేరుకుపోగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆర్మీ సిబ్బందిని తగిన స్థాయిలో నియమించకపోవడం వల్ల ఉన్న సిబ్బంది కాస్త తగ్గిపోయి దాడులు పెరిగిపోతున్నాయన్నారు. దాడులు చేస్తున్న ఉగ్రవాదులు నేరుగా టూరిస్టు ప్రాంతంలోనికి చొరబడ్డారంటే భద్రత బలగాల రక్షణ చర్యలు ఎక్కడ పోయాయంటూ తీవ్రంగా ప్రశ్నించారు. దేశ భద్రతకు సంబంధించి భారత దేశ ఇంటెలిజెన్స్ వ్యవస్థ నిఘవర్గాలు ఉగ్రవాదుల దాడులను ఎప్పటికప్పుడు ముందుగా పసిగట్టాల్సింది పోయి దాడులు జరిగాక భద్రత కోసం పాటుపడడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో

- మిగతా 2లో..



# బాధిత కుటుంబాలకు ఓదార్పు

## అండగా ఉంటామన్న అమిత్ షా

**శ్రీనగర్,ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్) :**

పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళు లర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమి చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.



# వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు

హంతకులను వదిలేది లేదని హెచ్చరిక

కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది

ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి

చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ

2



# ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి,ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్):**



పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయ లేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. 'పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు- సంతాప దినాలను పాటిస్తుంది. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి-కై-నా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం' అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# కాశ్మీర్ నరమేధంతో సరిహద్దుల్లో పాక్ దళాలు

భారీగా యుద్ధవిమానాల తరలింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్):**

జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడితో మాకు సంబంధం లేదని ప్రకటించింది. ఈ మేరకు పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రదాడిలో ప్రాణనష్టం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ అప్రమత్తమై సరిహద్దులకు యుద్ధ విమానాలను తరలిస్తోంది. సరిహద్దుల వెంట భారీగా సైన్యాన్ని మోహరిస్తున్న పాక్.. కాశ్మీర్ సరిహద్దుకు యుద్ధ విమానాలు తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎల్ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రయిక్స్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



2

# ఉగ్రవాదులను ఊరికే వదలం

తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్

సమాజానికి ఆదర్శంగా నిలువండి

**జఫర్గడ్ (జై భీమ్ న్యూస్)**

సమాజానికి ఆదర్శంగా నిలబండంటూ నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బరిగెల శివ జనగాం జిల్లా జఫర్గడ్ మండలం ఇమ్మత్ నగర్ గ్రామ నివాసి సులుగూరి యాకయ్య కూతురు శృతి,రాజా కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించినారు.

సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# భారతదేశ భద్రతకు భంగపాటు





మొదటి పేజీ తరువాయి

టూరిస్ట్ సభ్యులను కాపాడే ప్రయత్నంలో పోరాడి ప్రాణం పోగొట్టుకున్న సయ్యద్ అలీ హుస్సేన్ షా ఉగ్రవాదుల దాడులను నియంత్రించే ప్రయత్నం చేశాడన్నారు.టూరిస్ట్ ప్రాంతం లోపల అనుమతులు లేకుండా ఉగ్రవాదులు ఎలా చొరబడ్డారు అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉగ్రవాదులు ఉపయోగించిన వాహనాలు ఐడి ప్రూఫ్ ఆధారాలు అలా ఎలా పసిగట్టకుండా లోనికి అనుమతించి నిర్లక్ష్యం వహించారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచ దేశాలలో ముఖ్యంగా గల్ఫ్ కంట్రీస్ లలో అన్ని ముస్లిం ప్రాంతాలలో హిందువులు క్రైస్తవులు స్వేచ్ఛగా జీవనం కొనసాగిస్తున్నారని అడపాదడపా మినహా ఎక్కడ అల్లర్లు గొడవలు ప్రాణాలు తీసుకోవడం లాంటివి లేవన్నారు. అలాంటిది భారతదేశంలో కాశ్మీర్ ప్రాంతాన్ని అడ్డంగా పెట్టుకుని ఉగ్రవాదుల పేర్ల మీద దాడి చేస్తున్నది ముమ్మాటికి కుట్రలో భాగమేనన్నారు. ఇదే సమయంలో 258 కోట్ల ఖర్చుతో ప్రధాని మోడీ సౌదీ అరేబియా దేశానికి ఏం అభివృద్ధి కొరకు వెళ్లారో దేశ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఒకవైపు దేశంలోపల చత్తీస్గఢ్ గుజరాత్ ఉత్తరప్రదేశ్ ఇతర రాష్ట్రాలలో బూటకపు ఎన్కౌంటర్ ల పేర్ల మీద అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న సామాన్యులను బలవంతపు ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారని దేశవ్యాప్తంగా మొత్తుకుంటున్నారన్నారు. నక్సలిజం అనేది 2000 సంవత్సరం తర్వాత పూర్తిగా అణిచివేయబడిందని, నిర్మూలించబడిందని కేవలం నక్సలిజం చెందిన సానుభూతిపరులు మాత్రమే ఎక్కడో ఒకకాడ అడపాదడపా నక్సలిజం లాంటి ఆనవాళ్లను కొనసాగిస్తున్నారని అన్ని రాష్ట్రాల్లోని ప్రధాన పోలీస్ కార్యాలయాల్లో లొంగిపోతున్న నక్సలిజం సానుభూతిపరులను గమనిస్తే అర్థమవుతుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఉగ్రవాదుల దాడులను మతకల్లోలాలకు ముడి పెడుతూ దేశంలోని ఐక్యతను దెబ్బతీయొద్దన్నారు. ఉగ్రవాదుల దాడిని అంతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టడం ఖాయమన్నారు. పుల్వామా దాడిని ఏ విధంగా చేదించారో ఫహల్గం దాడిని అదేవిధంగా చేదిస్తారని నమ్మకం దేశ ప్రజల్లో ఉందన్నారు. ఉగ్రవాదుల దాడులు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం ఉగ్రవాదుల దాడులే కాకుండా దేశ భద్రత సమూలంగా ఆగమవుతుందన్నారు. మణిపూర్ లాంటి ప్రాంతం మంటల్లో కాలిపోతుంటే లక్షల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోగా మూడున్నర సంవత్సరాల తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను తీసుకురావడం ప్రజల రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గమనించదగ్గ విషయమన్నారు. భారత ఇంటెలిజెన్స్ వ్యవస్థకు ప్రమాదాన్ని కనిపెట్టే సామర్థ్యం ఎందుకు కొరవడిందన్నారు. మతాల పేరున జరుగుతున్న మారణ హోమాన్ని నిర్మూలించినప్పుడే భారతదేశానికి రక్షణ లభిస్తుందన్నారు. భారతదేశంలో కొనసాగుతున్న మతవిద్వేషాలు, అల్లర్లు, గొడవలు ,దాడులు, మరణ దాడులు, ఏ ఇతరాత్రా దేశాల్లో లేవన్నారు. దేశంలోపల రెచ్చగొట్టబడుతున్న అల్లర్లకు కారకులు ఎవరన్నారు. దేశంలోని అభివృద్ధి ప్రాంతాలను ముక్కలు ముక్కలుగా విడగొట్టి దేశ సంపదను అంబానీ, ఆదానిలకు దోచిపెట్టడమే దేశభక్తాఅన్నారు. కరోనా సమయంలో ఇండోనేషియా ముస్లిం మత పెద్దలు ఢిల్లీలో నిర్వహించబడిన జమాత్ మీటింగ్ లో పాల్గొనడం వల్ల దేశంలో ముస్లిం మతస్తులు కరోనాను అంటగట్టారని ఏ విధంగా అయితే కల్పితాలు సృష్టించబడ్డాయో వాటికి భిన్నంగా దేశంలో జరుగుతున్న సంఘటనలను సంఘటన పరిధి వరకే పరిమితం చేసి ఇలాంటి ఉగ్రవాదుల దాడులకు కఠినమైన పరిష్కారాలతో తిరిగి సమాధానం చెప్పే విధంగా ప్రపంచ దేశాలకు సాంకేతం ఇవ్వాలన్నారు. 2011లో అమెరికా లాంటి దేశాన్ని ఉగ్రవాదులు దాడి చేసి ట్విన్ టవర్స్ ను కూల్చివేసి అమెరికా దేశ ఆర్థిక సంపాదనను కొల్లగొట్టిన సంఘటన ప్రపంచమంతా గుర్తించిందన్నారు. అదే తరహాలో నేడు భారతదేశంపై ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లాంటి ప్రాంతాల్లో పలుమార్లు దాడులకు పాల్పడడం దేశ భద్రతకు పూర్తి విగాతమన్నారు. సుమారు 150 కోట్ల జనాభా కలిగిన భారతదేశ రక్షణకు గర్వకారణమైన శాంతి భద్రతలను నెలకొల్పే విధంగా దేశంలో జరుగుతున్న అల్లర్లను ,దాడులను నియంత్రిస్తుండడంతో పాటు ఉగ్రవాదు లాంటి దాడులను కఠినంగా తిప్పి కొట్టి దేశ ప్రతిష్టను, దేశ ప్రతిభను, కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం స్థాయికి మించి ఉందన్నారు. మతాల మధ్య జరుగుతున్న మతకల్లోలాలే ఉగ్రవాదుల దాడులకు కారణాలని దుష్ప్రచారాలు చేస్తుండడం సరైనది కాదన్నారు అలా ఊహించినట్లయితే పుల్వామా దాడి కూడా మతకల్లోలాలకు సంబంధించినది పరిగణించాల్సి ఉండనున్నారు.అలాంటప్పుడు దేశ భద్రతను ప్రామాణికంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం భారత సరిహద్దుల్లో గడుస్తున్న మూడున్నర సంవత్సరాల కాలం ఆర్మీ జవాన్ల నియామకం చేపట్టకపోవడం నిర్లక్ష్యం కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను కూల్చేయడంలో కనబరుస్తున్న శ్రద్ధ, ప్రజాస్వామ్య విలువలను దిగజార్చడంలో చూపిస్తున్న శ్రద్ధ, మతాల మధ్య చిచ్చులు పెడుతూ అల్లర్లను రెచ్చగొడుతున్న శ్రద్ధ ,భద్రత బలగాల అభివృద్ధిపై చూపించినట్లయితే ఇలాంటి ఉగ్రవాదుల దాడులకు ఏమాత్రం ఆస్కారం ఉండేది కాదన్నారు. ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తూ....దేశమంతా ప్రధానంగా చర్చించుకునే ఇలాంటి ఉగ్రవాదుల దాడులను కఠినంగా అణిచివేయాలని అలాంటిది కేవలం భద్రత సిబ్బందిని సరైన రీతిలో పెంచడం వల్ల మాత్రమే సాధ్యమవుతుందని సూచించారు. ప్రస్తుతం అత్యవసర సమావేశం నిర్వహించిన ప్రధాని మోడీ త్వరలో ఉగ్రవాదులపై తన ప్రళయతాండవాన్ని ,తన విశ్వరూపాన్ని ప్రదర్శించబోతున్నాడని దేశ ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారన్నారు. అదే తరహాలో దేశంలోని అన్ని ప్రాంతాలలో శాంతిభద్రతలు నెలకొల్పబడే విధంగా అన్ని ప్రాంతాలను కట్టుదిట్టం చేస్తూ భారతదేశం రక్షణ వలయంలో కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని దేశ ప్రజల తరఫున ప్రత్యేకించి కోరుతూ ఆశించిన స్థాయి ఫలితాలను రాబట్టాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. త్వరలో ఉగ్రవాదులపై ఊచకోత మొదలవుతుందని ఫహల్గాం దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులను హెచ్చరించారు.

# వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

**అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు**
**హంతకులను వదిలేది లేదని హెచ్చరిక**
**కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది**
**ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి**
**చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



**ఒంగోలు,ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్) :**

దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు-ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్ఎన్పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014-19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.



# కాశ్మీర్ నరమేధంపై

## ఉగ్రమూకలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్) :**

పహల్గాం ఉగ్రదాడిని భారత క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సమయంలోనే ఐక్యంగా కలిసి ఉండాలని.. బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. కశ్మీర్లో మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన గురించి తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యా. పర్యటకులపై దాడి అత్యంత దారుణం. బాధిత కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఇలాంటప్పుడే మనమంతా ఐక్యంగా ఉండి, మానవత్వం ప్రదర్శించాలని యువరాజ్ సింగ్ అన్నాడు. ప్రతిసారీ అమాయకులే జీవితాలను కోల్పోతున్నారు. కశ్మీర్లో చోటుచేసుకున్న ఘటన హృదయవిదారకంగా ఉంది. కొన్ని రోజుల కిందటే అక్కడ ఉన్నా. ఈ బాధ మరింత ఎక్కువగా ఉందని ఇర్ఫాన్ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. పహల్గాం దాడి ఘటన తీవ్రంగా బాధించింది. అమాయకమైన పర్యటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు అండగా నిలుద్దాం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దాం అని వీరేంద్ర సెహ్వాగ్ సంతాపం తెలిపాడు. ఉగ్రదాడి వార్త వినగానే నా హృదయం విరిగిపోయింది. బాధిత కుటు-ంబసభ్యుల గురించే నా ఆలోచన. శాంతి చేకూరాలని ఆశిస్తున్నా. దేశంలో హింసకు తావులేదని కేఎల్ రాహుల్, శుభ్మన్ గిల్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాల కోసం మనమంతా అండగా నిలుద్దాం. ఎవరైతే ఈ దురాఘాతానికి బాధ్యులో వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. తప్పకుండా భారత్ స్ట్రయిక్ అవుతుందని గౌతమ్ గంభీర్ అన్నాడు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

**తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**
**ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్) :**


జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# గగనతలంలో ఎస్కార్ట్

జెడ్డా: సౌదీ అరేబియా యువరాజు మొ హమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు భారత ప్రధాని మోడీ తన రెండు రోజుల పర్యటన నిమిత్తం జెడ్డాకు మంగళవారం అరుదెంచారు. సౌదీ అరేబియాకు మోడీ వెళ్లడం ఇది మూడోసారి కాగా, చారిత్రక కోస్తా పట్టణమైన జెడ్డాకు వెళ్లడం ఇదే మొదటిసారి. జెడ్డాలో దిగగానే మోడీ కొన్ని ఫోటోలు ఎక్స్‌పోస్టులో విడుదల చేశారు. “ఈ సందర్శన భారత్, సౌదీ అ రేబియా దేశాల మధ్య స్నేహాన్ని మరీ బలోపేతం చేస్తుంది. ఈరోజు, రేపు వివిధ కార్యక్రమాల్లో పా ల్గొనడం ఆసక్తి కలిగిస్తుంది ” అని ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు. 2019 లో మోడీ సౌదీ అరేబియాలో పర్యటించినప్పుడు ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అయ్యాయి. ఇప్పుడు మళ్లీ సౌదీ అరేబియా యువరాజుతో ఉభయ దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య సమావేశంలో పాల్గొనబోతున్నారు. మో డీ ప్రయాణించిన విమానం సౌదీ అరేబియా గగనతలం లోకి ప్రవేశించగానే, రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్15 విమానాలు దానిని అనుసరించి సగౌరవంగా స్వాగతించడం విశేషం.

# సంపాదకీయం

## కృత్రిమ మేధతో కష్టకాలం!



'ఉద్యోగం పురుష లక్షణం' అన్నది ఒకప్పటి పెద్దల మాట. మగవాడు ఏదో ఒక ఉద్యోగం చేయాలన్నది అప్పటి పెద్దల భావన. కాస్తో కూస్తో చదువుకొన్నవాడు ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా వ్యవసాయం లేదా కుల వృత్తో చేసుకునేవాడు. అదే ఇంటర్ లేదా డిగ్రీ దాకా చదువుకొన్నవాడయితే ఏ టీచరుగానో లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో క్లర్క్ గానో లేదా కాస్త పైస్థాయి ఉద్యోగంలోనో స్థిరపడాలనుకునేవాడు. కార్యాలయాల్లో కాస్త పని ఒత్తిడి ఉన్నా నెల తిరిగే సరికి జీతం కళ్ల చూస్తామనే ధీమా ఉండేది. అలా ఏ ముప్ఫై ఏళ్లో, అంతకుపైబడి ఒకే శాఖలోనో, కార్యాలయంలోనే పని చేసి రిటైర్ అయ్యేవాళ్లు. ఇలాంటి బలమైన వేతన జీవుల వర్గం సమాజంలో ఉంటూ వచ్చింది. అయితే ఇప్పుడు ఈ వర్గం క్రమేణా కనురుగయ్యే స్థితి వస్తోంది అని నిపుణులు అంటున్నారు. వీరి స్థానాన్ని ఆటోమేషన్, ఏఐగా పిలుచుకునే కృత్రిమ మేధస్సు ఆక్రమించనుందనేది వారి అంచనా. భారత దేశం ఈ కొత్త దశలోకి ప్రవేశించిందని వారు అభిప్రాయం. మన తల్లిదండ్రులు ఒకే సంస్థలో 30 ఏళ్లు పని చేసిన పాత విధానం అంతరించపోనుంది. భారతీయ మధ్య తరగతి నిర్మాణం, ఉద్యోగ వ్యవస్థ ఇక ఎంతో కాలం మనజాలదు' అని ప్రముఖ మార్కెట్ నిపుణుడు, పోర్టుఫోలియో మేనేజ్‌మెంట్ సేవల సంస్థ మార్సెలస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు సౌరభ్ ముఖర్జియా అంటున్నారు. ఆయన మాటల్లో చెప్పాలంటే వైట్‌కాలర్ ఉద్యోగులు చేసే పనుల్లో చాలా వరకు ఇప్పుడు కృత్రిమమేధ చేసేస్తోంది. తమ కోడింగ్‌లో మూడింట ఒక వంతు కృత్రిమ మేధ చేసేస్తోందని ఇప్పటికే గూగుల్ సంస్థ అంటోంది. భారతీయ ఐటి, మీడియా, ఫైనాన్సింగ్ రంగాల్లోనూ ఇదే పరిస్థితి వస్తోంది. టెక్నాలజీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా మధ్యస్థాయి కెరీర్ అవకాశాలు క్రమంగా కనుమరుగయ్యే సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కూడా ఆయన గుర్తు చేస్తున్నారు. అంటే రాబోయే రోజుల్లో ఉదయం 10.00 గంటలకు ఆఫీసుకు వెళ్లి సాయంత్రం 5 గంటల దాకా ఫ్యాన్ కింద కూర్చొని పని చేసి ఒకటో తేదీ నాటికల్లా ఠంచనుగా జీతం తీసుకుంటూ నిశ్చింతగా జీవితం గడిపేసే వేతన జీవులు ఇకపై క్రమేణా తగ్గిపోతారన్న మాట. కంప్యూటర్లు, కృత్రిమ మేధ వారి పని చేసేస్తాయేమో! అందుకే గత కొన్నేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల ఖాళీలను కూడా భర్తీ చేయడం లేదు. ప్రభుత్వ ఉద్యోగమనేది అందని మానిపండులాగా మారడంతో నిరుద్యోగులు సైతం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు ఉద్యోగాలను వెతుక్కొంటున్నారు. కాని నిరుద్యోగులు లక్షల్లో ఉండడంతో ఆ ఉద్యోగాలు కూడా కొంత మంది అదృష్టవంతులకే దక్కుతున్నాయి. మిగిలిన వారు అటు ఉద్యోగం దొరక్క, ఇటు వేరే పని చేయడం చేతకాక 'రెంటికీ చెడ్డ రేవడి' గా మారిపోతున్నారు. కొందరైతే నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. అయితే దీనికి ఎవరినీ నిందించాల్సిన పని లేదు. కాలం తెచ్చిన మార్పు ఇది. అందుకే ప్రభుత్వం సైతం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలని విద్యావంతులైన నిరుద్యోగులకు సలహా ఇస్తోంది. ఆ దిశగా చర్యలు కూడా తీసుకుంటోంది. ఫలితంగా ఇప్పుడు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చెప్పుకోదగ్గ విజయాలను కూడా సాధించింది. దీన్నే 'జామ్ ట్రినిటీ'గా వ్యవహరిస్తున్నారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ ఈ మూడింటి సహకారంతో కొత్త ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతున్నారు. స్టార్టప్‌లు అలాంటి వాటిలో ప్రధానమైనవి. అలాగే ఇంటి వద్దే కూర్చుని వేలాది రూపాయలు ఆర్జించే స్థాయికి చాలా మంది చేరుకుంటున్నారు. ఇప్పుడు తక్కువ ఆదాయ వర్గాల వారికి సైతం బ్యాంకులు, ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, రుణ పథకాలకు సంబంధించిన సమాచారం సులువుగా లభించడంతో వాటి సహాయంతో స్వయంగా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నారు. ఇదే స్ఫూర్తిని కార్పొరేట్ కెరీర్‌లలోనూ కొనసాగించినట్లయితే లక్షలాది మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతారని, దేశం అభివృద్ధికి మరో కొత్త చోదకశక్తిగా మారుతారని నిపుణులు అంటున్నారు. నిలకడైన జీవితం, నెల తిరిగే సరికి జీతం అందుకునే మనస్తత్వం నుంచి భారతీయ సమాజం మారాల్సిన అవసరం ఉందని కూడా వారు సలహా ఇస్తున్నారు. మనది డబ్బుతో అన్నింటినీ అంచనా వేసే సమాజం. మీరు పొందే వేతనంతో మీ సక్సెస్‌ను అంచనా వేస్తుంటారు. ఈ మనస్తత్వం ఇకపై మారాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రతినెలా వచ్చే ఆదాయం కాకుండా సంతోషం కోసం కొత్త మార్గాలను అన్వేషించుకోవలసిన అవసరం ఉంది. మన పిల్లలను కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే పిల్లలుగా తయారు చేయడం ఇకపై మానుకోవడం మంచిది. ఎందుకంటే, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు అనేవి ఉండవేమోనని నిపుణుల అభిప్రాయం. మరి ఆ స్థితికి భారతీయులు మారుతారా! అలాంటి పరిస్థితి ఎన్నేళ్లలో వస్తుంది? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జై భీమ్ చైర్మన్

**నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు**

**వధూవరులకు వాళ్ళ తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు**

**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**



నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ. వివాహం అన్నింటిలో ఘనమైనదని మానవ జీవితం వివాహ దాంపత్యంతో ముడిపడి కుటుంబంగా ఎదుగుదలకు దోహదపడగలరని డాక్టర్ బరిగెల శివ అన్నారు. బుధవారం తిరుమలయాపల్లి గ్రామ నివాసి వశపాక చిన్న యాకయ్య కుమారుడు వశపాక మధుకర్, అఖిల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు.తదనంతరం నూతన వధూవరులకు వాళ్ల వాళ్ల తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలను చూపించాలని సూచించారు.వివాహ బంధంతో ఒకటైన జంటకు సమాజ సేవలో తన వంతు కర్తవ్యంగా పేదవాళ్లకు అండగా నిలవాలని సూచించారు. ఈ వివాహ వేడుకల్లో జై భీమ్ చైర్మన్ తో పాటు కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు పలువురు పెద్దమనుషులు,సన్నిహితులు, స్నేహితులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారం

### పంచాయితీ రాజ్ లక్ష్యం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది.భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాడు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది.బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# దండకారణ్యంలో ఆగని హత్యాకాండ

'హింస ద్వారా హింసను ఎప్పటికీ ఆపలేరు. ప్రేమ ద్వారా మాత్రమే హింసను జయించగలం. ఇది శాశ్వతమైన సత్యం' అని బుద్ధుడు అన్నారు. 'ప్రజలే అసలైన హీరోలు, అయితే వారిని అణచివేస్తే తిరుగుబాటు తప్పదు' అని మావో అన్నారు. ఇద్దరి మాటలూ అహింస, ప్రేమ, శాంతి మార్గమే మానవ మనుగడకు అనుసరణీయమని చెబుతున్నాయి. ఆది వాసీల జల్, జంగల్, జమీన్, ఇజ్జత్‌ల కోసం మావోయిస్టులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అత్యంత దారుణంగా అణచివేస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో అది సాగిస్తున్న సైనిక చర్యతో దండకారణ్యం అగ్నిగుండంలా రగులుతోంది. ఎన్‌కౌంటర్లు, వాయుసేన దాడులతో ఈ ప్రాంతాన్ని మరింత రక్తసిక్తం చేస్తోంది. చత్తీస్‌గఢ్‌తో మొదలై మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు విస్తరించిన ఈ దుర్మార్గపు యుద్ధం అమాయక ఆదివాసీల జీవితాలను బలిగొంటోంది. సొంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వం ఏం సాధిస్తుంది? ఇది కేవలం దూకుడు, ఆత్మరక్షణ శక్తుల మధ్య పోరాటం కాదు. ఇది భారత ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల విధానాలను రుద్దడానికి సాగిస్తున్న ఏకపక్ష యుద్ధం. ఈ హింసాత్మక వాతావరణంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శాంతి చర్చలే ఏకైక మార్గమని మావోయిస్టులు చేస్తున్న ప్రకటన వారి చిత్తశుద్ధికి నిదర్శనం. సాయుధ పోరాటం కంటే ఇతర శాంతియుత మార్గాల్లోనూ ప్రజల ప్రయోజనాలను సాధించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.బుద్ధుడు, మావో ఆలోచనా విధానాలను పాటిస్తున్నారు. ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చర్చలకు ముందుగానే మావోయిస్టులు లొంగిపోవాలనే షరతు విధించడం అత్యంత హాస్యాస్పదమైన విషయం. ప్రభుత్వం ముందుగా చర్చలకు వచ్చి మిగిలిన అంశాలను తేల్చాక కదా లొంగిపోవాలనే డిమాండ్ పెట్టేది. ఈ పోరాటంలో భారత ప్రభుత్వం సామాన్య ప్రజలను నేరుగా లక్ష్యంగా చేసుకుంటోందని మావోయిస్టులు అంటున్నారు. పైకి ఇది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్నట్టు చిత్రీకరిస్తున్నా 'ఆపరేషన్ కగార్' కారణంగా చనిపోతున్న వారిలో దాదాపు ముప్పావు వంతు మావోయిస్టులు కాని, నిరాయుధులైన పౌరులేనని వారు వాదిస్తున్నారు. మధ్య భారతదేశంలో సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని ప్రారంభించిందని శాంతి చర్చల కమిటీ కూడా తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలను తుడిచిపెట్టి, భారతదేశాన్ని ఆదివాసీ– ముక్త దేశంగా మార్చడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది బలగాలు, వందలాది సైనిక శిబిరాల మధ్య నలిగిపోతున్న ఆదివాసీల జీవితాలు క్షణక్షణం ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తమ దండకారణ్య కమిటీ చేసిన ప్రతిపాదనలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి పంపింది. చత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూడా వెంటనే శాంతి చర్చలకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'అణచివేతకు గురైన ప్రజలు, అణగారిన వర్గాలు, అణచివేతకు గురైన జాతీయతలకు వ్యతిరేకంగా 'కగార్' యుద్ధం జరుగుతోంది' అని మావోయిస్టులు కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం మావోయిస్టులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదం కాదు. జనవరి 2024 నుంచి 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటివరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గళాలు వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో సైతం భారతదేశంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చింది. ఈ దారుణమైన యుద్ధంలో భారత ప్రభుత్వం కేవలం తన సైనిక బలగాలనే కాకుండా ఆదివాసీ యువతను సైతం నియమించి, వారిచేత ఇతర ఆదివాసీలను చంపిస్తోంది. బలవంతంగా లొంగిపోయిన నక్సలైట్లను కూడా ప్రభుత్వ అణచివేత వ్యూహంలో భాగంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. ఇది ఆ ప్రాంతంలో అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. గత ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ ఆస్ట్రియా పర్యటన సందర్భంగా వియన్నాలో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ బుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదని ప్రపంచానికి గర్వంగా చెప్పగలమని అన్నారు. అంతేకాదు భారతదేశం ఎప్పుడూ శాంతి గురించి మాట్లాడుతుందన్నారు. మరి ఆయన ప్రభుత్వం దేశంలో చేస్తున్నదేమిటని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత ప్రజలను సొంత ప్రజలపైనే ఉసిగొల్పుతున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్య ఇది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ తక్షణమే కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని ప్రభుత్వానికి, మావోయిస్టులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సానుకూలంగా స్పందించింది. ప్రజల ప్రయోజనాలను కేవలం సాయుధపోరాటం ద్వారానే కాకుండా ఇతర శాంతియుత మార్గాల్లోనూ సాధించవచ్చని వారు స్పష్టం చేశారు. తీవ్రమైన పోరాటంలో చిక్కుకున్నా మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉండడం వారి రాజకీయ పరిణతిని, ప్రజలపట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతోంది. కేవలం ఆదివాసీల గురించే కాకుండా ఆదివాసీయేతర ప్రజల ప్రయోజనాల గురించి కూడా వారు ఆలోచిస్తున్నారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే, పాలకుల అభివృద్ధి నమూనా తెచ్చిన మారణహోమం, రాజ్యాంగ పాలనలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక ఆందోళనల గురించి కూడా చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న వివక్ష, ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజల సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ గురించి వారు గళం విప్పుతున్నారు. పౌరుల ప్రాణాలకు అత్యంత విలువనిస్తూ, మావోయిస్టులు శాంతి చర్చలకు సుముఖత వ్యక్తంచేయడం వారి మానవత్వాన్ని చాటుతోంది. ఆరు రాష్ట్రాల్లో భీకర యుద్ధం కొనసాగుతున్నా, పౌర సమాజం హృదయపూర్వక పిలుపునకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెంటనే స్పందించడం గమనార్హం. చర్చలతో తమకు లాభం చేకూరుతుందా లేదా అనే స్వార్థపూరిత ఆలోచనను పక్కనబెట్టి, శాంతి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా మావోయిస్టులు సానుకూలంగా స్పందించడం వారి చిత్తశుద్ధిని, ప్రజల పట్ల వారికున్న బాధ్యతను తెలుపుతోంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## నిష్పక్షపాత పరిశోధన జరగాలి

ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ.సదానందం



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడవ రోజు కార్యక్రమంలో హాజరైన ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్. ఏ.సదానందం పరిశోధన పద్ధతులు - స్టాటిస్టికల్ మెథడ్స్ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు తమ పరిశోధనలు నిస్పాక్షికంగా జరగపాలని వాస్తవ పరిస్థితుల్ని తమ పరిశోధనలో వెల్లడించాలని విషయ ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సహాయ ఆచార్యులు చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా. ఆకుతోట శ్రీనివాసులు మాట్లాడుతూ విజ్ఞానం మొదట్లో ఒకటిగానే ఉండేదని అధ్యయన సౌలభ్యం కోసం మూడు రకాలుగా విభజించారని అవే జీవ, భౌతిక, సామాజిక శాస్త్రాలని మరియు సమాజ ప్రగతికి సామాజిక శాస్త్రాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ వద్దు పుస్తకం ముద్దు

ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అడ్డిగా శ్రీనివాస్




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

సెల్ ఫోన్ వద్దు %-% పుస్తకం ముద్దు అని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అడ్డిగా శ్రీనివాస్ అన్నారు, విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయంలో ఏప్రిల్ 23 వ తేది ఉదయం ఉదయం, కేంద్ర గ్రంధాలయ మెంబెర్ ఇంచార్జ్, లైబ్రరీ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి. రాధిక రాణి అద్యక్షతన నిర్వహించిన వరల్డ్ బుక్ అండ్ కాపీ రైట్స్ డే సందర్భంగా గ్రంధాలయ పాఠకులను ఉద్దేశించి ప్రసంగిచారు రోజు రోజుకు పుస్తక పటనం తగ్గిపోతుంది అని, పుస్తకాలే నిజమైన మార్గదర్శకులు అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికి పుస్తకాన్ని మరువవద్దు అన్నారు, కేవలం తరగతి కి సంబంధించిన పుస్తకాలే కాకుండా వివిధ అంశాలు, రంగాలపై ఉన్న పుస్తకాలను చదవటం అలువాటు చేసుకోవాలి అన్నారు. విజేతలు అందరు మంచి రీడర్ లు అని గుర్తు చేసారు, ఆలోచన సరళి, నిర్ణయాలు తీసుకోవటం, సృజన అబివృద్ధి పుస్తకాల పటనం ద్వార సాధ్యమన్నారు, సులభంగా పుస్తక పటనం ఎలా చేయాలో, పోటి పరిక్షల పుస్తకాలను చదివే విధానం, వ్యూహాలు వివరించారు, ఈ కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్ లు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్ తో పాటు విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పరిశోధనలలో స్టాటిస్టికల్ మెథడ్స్ ప్రధాన భూమిక వహిస్తాయి

విశ్రాంత అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు, పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య ఎ. సదానందం

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

పరిశోధనలలో స్టాటిస్టికల్ మెథడ్స్ ప్రధాన భూమిక వహిస్తాయి అని విశ్రాంత అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు, పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య ఎ. సదానందం అన్నారు. కాకతీయవిశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం మూడవ రోజున పరిశోధకులను ఉద్దేశించి పరిశోధన పద్ధతులు - స్టాటిస్టికల్ మెథడ్స్ అనే అంశంపై ప్రసంగించారు, పరిశోధకులు తమ పరిశోధనలు నిస్పాక్షికంగా జరగపాలని, వాస్తవ పరిస్థితుల్ని తమ పరిశోధనలో వెల్లడించాలని, విషయ ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సహాయ ఆచార్యులు చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా. ఆకుతోట శ్రీనివాసులు మాట్లాడుతూ విజ్ఞానం మొదట్లో ఒకటిగానే ఉండేదని అధ్యయన సౌలభ్యం కోసం మూడు రకాలుగా విభజించారని అవే జీవ, భౌతిక, సామాజిక శాస్త్రాలని మరియు సమాజ ప్రగతికి సామాజిక శాస్త్రాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**కాజీపేట రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా జీఎంతో చర్చించిన వరంగల్ ఎంపి**

**కాజీపేట ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితిలో తగ్గించకూడదు**

**కాజీపేట బస్టాండ్ విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలి**

**అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి**

**కాజీపేట క్రూ లింకుల తరలింపు విషయంలో వివరణ కోరిన ఎంపీ**

**కాజీపేట రైల్వే యూనియన్ తో సమావేశంమై వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన ఎంపీ**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం**

**మరో మూడు రోజుల్లో కాజీపేట రైల్వే యూనియన్ తో జీఎం సమావేశం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్


దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలను పూర్తి చేయాలని బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎంకు వినతి పత్రం అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గకుండా చూడాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంను కోరారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడలోని లోకో రన్నింగ్ డిపో బదిలీ చేయడం, ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్ లో కొత్త పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం వంటి విషయాలపై రైల్వే జీఎంను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. కాజీపేటలో 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం కాజీపేటలోకో రన్నింగ్ స్టేషన్‌కు 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని వరంగల్ ఎంపీ కడియం డా. కడియంకావ్య రైల్వే జిఎంకు వివరించారు. ఇప్పుడు కీలకమైన కోచింగ్ క్రూ లింక్‌లను రైల్వే అధికారులు బదిలీ చేయాలని నిర్ణయించుకున్నారని, జూలై 14, 2022న జరిగిన జాయింట్ కమిటీ సమావేశంలో రైల్వే అథారిటీ ఇచ్చిన హామీని ఉల్లంఘించి, కృష్ణా, ఎల్‌టిటి, కోణార్క్, గౌతమి ఎక్స్‌ప్రెస్ లను కాజీపేట నుండి విజయవాడ డిపోకు తలుస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం నుండి ఈ ఎక్స్ ప్రెస్ లింకులను విజయవాడ నుండి ఆపరేట్ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన ఛార్జ్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఈ లింకును కాజీపేట డిపో వారే అప్ అండ్ డౌన్ రూట్లో నడిపే వారిని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ నాలుగు క్రూ లింకులను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని రైల్వే జీఎంను ఎంపి కోరారు. అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా కాజీపేట బస్టాండ్ ఏర్పాటుకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేసినట్లు వెల్లడించారు. స్థల నిర్ణయం ప్రకటిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయాలతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ జీఎంను కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. వరంగల్ ఎంపీ కోరినట్లు డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, కాజీపేట ప్రాముఖ్యతను తగ్గకుండా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని ఎంపీ వివరించారు. మూడు రోజుల్లో రైల్వే యూనియన్ తో సమావేశమై వారి సమస్యలు పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు ఎంపీలు రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టం చారిత్రాత్మకం

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై వర్ధన్నపేట, పర్వతగిరి లలో జరిగిన అవగాహన సదస్సులలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు. రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్షన్నపేట మండలం కేంద్రంలోని ఏబీఎన్ ఫంక్షన్ హాల్‌లో, పర్వతగిరి మండలం కేంద్రంలోని పిఏసీఎస్ భవనంలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు.భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు, ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో ప్రతిరోజు రెండు మండలాల చొప్పున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.




# దేవలమ్మ నాగవరంలో బడిబాట కార్యక్రమం

చౌటుప్పల్:జై భీమ్ న్యూస్

బడిబాట కార్యక్రమం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు హాజరైనారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రధాన విడుదలకుండా బడిబాట ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని వారి యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఇంటి ఇంటికి పోయి చదువుల యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. చదువును మించిన ధనము ఏదీ లేదని అన్నారు.చదువుకున్నట్లయితే పిల్లల భవిష్యత్తు గొప్పగా ఉంటుందని ఆయన అన్నారు. చదువు లేకపోతే జీవితంలో పిల్లలు అనేక రకాలుగా సమాజంలో చెడిపోవడం జరుగుతుందని అన్నారు.చదువు వలన గ్రామానికి మన మండలానికి రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని,అక్షర జ్ఞానం వల్ల మనిషి మంచి జ్ఞానాన్ని పొందుతారని,గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేశారు. దేవలమ్మ నాగవరం పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇక్కడి నుంచి చాలా మంది విద్యార్థులు గొప్ప గొప్ప వాళ్ళుగా ఎదిగి విదేశాలలో కూడా స్థిరపడినటువంటి వారు ఉన్నారని తెలియజేశారు.అటువంటి దేవలమ్మ నాగవరం గ్రామ పాఠశాలను దేవలమ్మ నాగవరం ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి దేవలమ్మ నాగవరం పాఠశాలను కాపాడవలసిందిగా కోరారు ఈ యొక్క పాఠశాలలో ఉపాధ్యాయులు విశాలమైన ప్రదేశం ఆటస్థలం ఎప్పటికప్పుడు విద్యార్థినీ విద్యార్థులను పర్యవేక్షణ అన్ని రకాలుగా ఉన్నటువంటి పాఠశాల దేవలమ్మ నాగవరం పాఠశాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కె నరసింహారెడ్డి టీచర్లు శివజ్యోతి,గీతారాణి,ఉస్మాన్,అంజయ్య,శ్రీలత, నిర్మలరాణి,రేవతి శారద కవిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మేలుకో భారతీయుడా మేలుకో జాగృతం అవుదాం





**చౌటుప్పల్‌బీజై భీమ్ న్యూస్**

నిన్న కాశ్మీర్‌లో పహల్గాంలో ప్రత్యేకంగా హిందు పర్యాటకులపై దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీతో పాటు పాకిస్తాన్ జెండాని దహనం చేయటమైనది. పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ఏ ఒక్కరిని ఏ ఒక్క దేశాన్ని వదిలిపెట్టొద్దని నరేంద్ర మోడీ కి తెలియజేయడమైనది. ఈ దేశంలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ దేశంలో ఉంటూ అన్ని అనుభవిస్తూ వివిధ పార్టీలో ఉన్న సంకరజాతి నాయకులు దేశాన్ని వ్యతిరేకించే నాయకులు తక్షణమే ఈ దేశం వదిలిపెట్టాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కూడా కుటుంబాలకు గాని దేశానికి గాని సానుభూతులు భద్రతా విషయంలో మద్దతు తెలిపే విషయం వదిలిపెట్టి వైఫల్యాలను ఎండగడుతూ పాకిస్తాన్ కి మద్దతుగా హిందూ వ్యతిరేకులుగా ఈ దేశంలో ఉన్న మైనార్టీల ఓట్ల కోసం తప్పులు దేవులాడే వ్యక్తులు సంకరజాతి నాయకులు పద్ధతి మార్చుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ప్రతిపక్ష నాయకుడు విదేశాలలో ఉన్నప్పుడు ప్రతిసారి ఇలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్న ఈ దేశానికి మైనార్టీ ఓట్ల కోసం వివిధ పార్టీలు వాళ్ళ సంక నాకుతున్నవి గాని మైనార్టీ పేద కుటుంబాల గురించి ఏనాడు ఆలోచించలే నేడు ముస్లిం మైనార్టీ లోని అత్యధిక పేద కుటుంబాల ఉద్దేశించి తీసుకునే నిర్ణయాలు ఒక్కోడు సవరణ బిల్లును జీర్ణించుకోలేని వివిధ పార్టీల నాయకులు ఒక్కటై హైదరాబాదులోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం కు మద్దతు గా నిలిచిన విధంగానే దేశంలో వాళ్లు పెట్టేయకపోవటానికి మద్దతుగా నిలిచి హిందువుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరును భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు భారతీయులకు భారతదేశంలో ఉన్న అన్ని మతాల వారికి ముఖ్యంగా హిందువులకు మద్దతుగా నిలవని పార్టీల నాయకులని స్థానికంగా ఉన్న వివిధ పార్టీల నాయక కార్యకర్తలు వాళ్ళ నాయకులను నిలదీస్తూ చెప్పులతో కొట్టాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. మన కుటుంబం వరకు మన వరకు వస్తేనే ప్రమాదం కాదు ఇప్పటికే ఆరు రాష్ట్రాలు కాంగ్రెస్ పుణ్యమా అని దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్న హిందూమతం అక్కడ మైనార్టీలుగా మారిపోయాం ఇలాగనే ఉంటే మరో 20 సంవత్సరాల్లో మన పరిస్థితి ఏందో అర్థం చేసుకోవాలి. మేలుకో భారతీయుడా హిందువుడా ఇకనైనా మేలుకో జాగృతం అవుదాం జాతి నిర్మాణాన్ని ఏకం చేద్దాం. కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడిలో మరణించిన హిందూ బంధువులకు నివాళులర్పిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాద ప్రేరేపిత లష్కరోయిబా సంస్థ ను పురమిట్టించాలని భగవంతుని వేడుకుంటూ పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని దగ్ధం చేయడమైనది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కడారి కల్పన కైరం కొండ అశోక్ గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి బాతరాజు సత్యం వెంకటేశం గౌడ్ ఊడుగు యాదయ్య గౌడ్ ఆలే చిరంజీవి ఉబ్బు బుచ్చయ్య తడక సురేఖ కట్ట కృష్ణ కడారి ఐలయ్య ఊడుగు విజయలక్ష్మి షాగ చంద్రశేఖర్ రెడ్డి దిండు భాస్కర్ ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి కాసుల వెంకటేశం చికూరి వెంకటేశం ఉష్కాగుల నాగరాజు సప్పిడి లింగారెడ్డి పర్ణ శ్రీనివాస్ రెడ్డి అమృతం దశరథ పోలోజు భాస్కర్ చారి బుడ్డ సురేష్ కడవేరి పాండు ఇడుదల ఐలయ్య ఓరగంటి భాను వంగాల రమా కాంత్ కానుగు శేఖర్ కానుగు కొండల్ ఇటుకల దామోదర్ రెడ్డి గోపనగోని లింగస్వామి బోల్లమౌని శ్రీశైలం చీకూరి సాయిరాం గట్టు మొగులయ్య చెరుకు సాయి చిలువేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య వుంటే తన దృష్టికి తీసుకరండి

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్మడ్ రిజర్వ్ తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడం తో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టి కి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి,నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్.ఐ పాల్గొన్నారు.

## జిమ్ ఓనర్స్‌కి మాదకద్రవ్యాలు, సింథటిక్ ఇంజేక్షన్స్, స్టెరాయిడ్స్‌పై అవగాహన సదస్సు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు ఎస్పీ రూపేష్ ఐపీఎస్ పర్యవేక్షణలో బుధవారం రోజున నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్ లో హన్మకొండ, వరంగల్ పట్టణ పరిధిలోని జిమ్ ఓనర్స్, కోచ్‌లకు మాదకద్రవ్యాలు, సింథటిక్ ఇంజెక్షన్స్, స్టెరాయిడ్స్ కు సంబంధించి అవగాహనా సదస్సు నిర్వహించబడింది. ఇందులో భాగంగా ఎవరైనా స్టెరాయిడ్స్ ఉపయోగిస్తే చట్టరీత్య చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ సదస్సులో జిమ్‌ల రికార్డుల నిర్వహణ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కొనుగోలు, అమ్మకం, రవాణా, వాడకంపై మరియు స్టెరాయిడ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించబడింది. కస్టమర్ల ఫోన్ నంబర్లు, ఆధార్ కార్డుల సేకరణ, జిమ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి సూచనలు ఇవ్వబడ్డాయి. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని, ఇందులో భాగంగానే నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేయబడిందని ఈ సందర్భంగా తెలియజేయబడింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు నార్కోటిక్స్ బ్యూరో కఠిన చర్యలు తీసుకుంటున్నది. దీనిని నిరోధించడం ప్రతీ పౌరుడి బాధ్యత. మన రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరు కలసి పనిచేయాలి" అనే పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి మరియు డ్రగ్స్ కి సంభందించిన అమ్మకాలు, కొనుగోలు, త్రాగే వారి వివరాలు తెలిసినచో, టోల్ ఫ్రీ నంబర్: 1908, టిజీ ఎ ఎన్ బి కంట్రోల్ రూమ్ నంబర్: 8712671111 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెల్పినారు. ఈ సమావేశంలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ కె. సైదులు, ఇన్స్పెక్టర్ బి. రవిందర్, మట్టేవాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపి, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాద్యులు అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్ లో ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సభ్య సమాజం ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తోందని,ఇది సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. అమాయక ప్రజల పై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అమాయకుల ప్రాణాలు తీయడం పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. ఉగ్రదాడులను ఖండిద్దాం, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాద్యులు మొహమ్మద్ సిరాజుద్దీన్, ఆచార్య సురేష్ లాల్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి, డాక్టర్ కే అనితా రెడ్డి, పగడాల సరళ, కాజీపేట పురుషోత్తం, నిమ్మల శ్రీనివాస్,మహేందర్ సింగ్, గజవెల్లి రామ్ నర్సింహస్వామి, బిటవరపు శ్రీమన్నారాయణ, రెహమాన్, పిట్టల మధుసూదన్, నల్ల లక్ష్మీనారాయణ,సుఫియాన్,ఇనుగుర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పాత వస్తువుల వేలం

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన, పాత వస్తువులను వేలం వేయనున్నట్లు పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట కరీంనగర్ తో సిరిసిల్ల బైపాస్ రోడ్డులో గల కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ నందు ఏప్రిల్ 28వతేదీ సోమవారంనాడు ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడుతుంది. వేలంలో ఉంచే వస్తువుల వివరాలు బ్యాండ్ సామాగ్రి డ్రమ్, సైడ్ డ్రమ్, తాయ్ డ్రమ్, సాక్సోఫోన్, టేప్ రికార్డర్, బ్యాండ్ సిబ్బంది యొక్క సెరెమోనియల్ దుస్తులు. నిఘా, భద్రతా పరికరాలు నైట్ విజన్ పరికరాలు, డే విజన్ పరికరాలు, జీపీఎస్ ట్రాకర్లు, కంపాస్‌లు, పాత హెల్మెట్లు, మెగా టార్చ్ లైట్లు, డ్రాగన్ లైట్లు, రిఫ్లెక్టివ్ జాకెట్లు. కార్యాలయ సామాగ్రి జిరాక్స్ మిషన్లు, పనిచేయని డెల్ మానిటర్లు, స్కానర్లు, ప్రింటర్లు, పనిచేయని కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు. ఎలక్ట్రానిక్ వస్తువులు శాంసంగ్ ట్యాబ్‌లు, యాపిల్ ఐప్యాడ్‌లు, పాత బ్యాటరీలు, వీడియో హ్యాండీ కెమెరాలు. ఫర్నిచర్ వివిధ రకాల కుర్చీలు, టేబుళ్లు, ఇనుప బీరువాలు, ఫ్యాన్లు, కూలర్లు, ఎస్ టైప్ చైర్లు, వీల్ చైర్లు. ఇతర వస్తువులు డ్రోన్ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు, బ్లూ స్టార్ కూలర్లు, పల్స్ ఆక్సిలరేటో మీటర్, లీడింగ్ చైన్లు, ఐబీఎం లాప్‌టాప్, పాలీ కార్బోనేటెడ్ లాఠీలు, రైట్ గేర్, బాడీ ప్రొటెక్టర్లు, జిమ్‌లో ఉపయోగించే ట్రేడ్‌మిల్, వాటర్ కూలర్లు, ఐరన్ కూలర్లు. ఆసక్తి ఉన్నవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇతర వివరాలకు శ్రీధర్ రెడ్డి (ఆర్ఐ వెల్ఫేర్) - 8712670726, తిరుపతి (ఆర్ఎస్ఐ వెల్ఫేర్)- 8712670779. అధికారులను సంప్రదించగలరని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి దయాకర్ రావు**

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. బుధవారం మండలంలోని లింగమోరిగూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో గ్రామ యూత్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఇన్చార్జి తంపుల మోహన్, చందర్రావు గుజ్జ గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో దేవదాసు,మాజీ ఎంపిటిసి దామెర అనూష అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు జిందా, కుంట తిరుపతి, చంటి, పెద్ద కాసిం హుస్సేన్,పెద్ద హుస్సేన్, దామెర ఈశ్వర్, బేబాని,యాదవ్, హరీష్, బేతి సాయి,పిడుగు రాహుల్, పిడుగు సన్నీ నీరటి సిద్దు ఎస్.కె మదర్ ఎస్ కె సాజిత్ ఎస్.కె రంజాన్ ఎస్ డి హెూలీ ఎస్ కె చిన్న కాసిం పాల్గొన్నారు.



# వరకట్న దాహానికి మరో యువతి బలి

**కొడిమ్యాలలో బుగ్గారం అమ్మాయి దారుణ హత్య..?**
**పోలీసుల అదుపులో హంతకులు...?**

**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము జమున అనే యువతి కొడిమ్యాలలో వరకట్న దాహానికి బలైంది. గత ఏడాది క్రితం కొమ్ము జమున (అలియాస్ దుబ్బాక జమున) ను కోడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ కు ఇచ్చి పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో లాంఛనాల ప్రకారం సామాగ్రితో పాటు లక్షల్లో వరకట్నం కూడా ముట్ట చెప్పారు. అయినా అదనపు వరకట్నం పేరుతో తరచుగా జమునను పలు సార్లు వేధించారు. అంతే కాకుండా జమున భర్త రాహుల్ కు అక్రమ సంబంధాలు ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరకట్న హత్యకు గురైన జమున మృత దేహానికి బుధవారం జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. బుధ వారం సాయంత్రం బుగ్గారంలో జమున మృత దేహంతో అంతిమ యాత్ర నిర్వహించి దహన సంస్కారాలు చేశారు. జమున తల్లి కొమ్ము పోసవ్వ తల కొరివి పెట్టారు. కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జగిత్యాల డీఎస్పీ డి.రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ లు ప్రత్యక్షంగా హాజరై జమున హత్య కేసును శోధిస్తూ జమున హత్యకు గల బలమైన కారణాల కోసం పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. జమున భర్త రాహుల్ తో పాటు అత్త - మామలను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**టేకులగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అధికారులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో టేకులగూడెంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని, సరిపోను గన్ని బ్యాగులు ఉన్నాయా అని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పుడు తేమశాతాన్ని చూస్తున్నారా, కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేశారని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు లేకుండా శుభ్రంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో అమ్మిన దాన్యం డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులు నిర్వాహకులకు, హార్వెస్టర్ యజమానికి పలు సూచనలు చేశారు. హార్వెస్టింగ్ యజమానులు యంత్రం ద్వారా వరికోత చేస్తున్నప్పుడు ధాన్యం శుభ్రంగా వచ్చేటట్టు చూడాలని అధికారులు వారికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాస్ కు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రమోట్ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకొని ప్రభుత్వపరంగా లెక్కించదగిన విద్యను ప్రారంభిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఆశీర్వదించాడు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వృత్యాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి, ఎలుక రాజు సదానందం, గంజి బద్రీ నారాయణ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, కిండర్ గార్డెన్ ఉపాధ్యాయునిలు ప్రత్యూష, విజిత, లాస్య లతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బల్దియా ఆధ్వర్యంలో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2025

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**
**1 మే నుండి 31 వరకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ....**
**బాడ్మింటన్ జూడో క్యారమ్స్ చెస్ టేబుల్ టెన్నిస్ యోగ క్రీడాంశాల్లో శిక్షణ...**
**ఈ నెల 25-28 లోగా దరఖాస్తు చేసుకోండి....**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియం లో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2025 ను నిర్వహిస్తున్నట్లు బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, యందు 1 మే నుండి 31 వరకు బాడ్మింటన్ జూడో క్యారమ్స్ చెస్ టేబుల్ టెన్నిస్ యోగ వంటి 6 క్రీడాంశాల్లో పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రస్తుతం 4-10వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారమ్‌తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ జతచేసి ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గం.లోగా జీ డబ్ల్యూఎంసి ఇండోర్ స్టేడియంలో అందజేయాలని వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు-2025 ముగిసిన అనంతరం విజేతలందరికీ మెడల్స్,సర్టిఫికెట్లు ప్రధానం చేయడం తో పాటు క్రీడల్లో పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేస్తామని వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు-2025 వివిధ క్రీడలలో ఉత్తమ అర్హత కలిగిన కోచ్‌లు,సీనియర్ ప్లేయర్స్, అసోసియేషన్ సభ్యులచే నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని బల్దియా పరిధి లోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 9701999688, 9652482644, 8978012072 నెంబర్ లలో సంప్రదించాలని కమిషనర్ కోరారు.

# సేవా మానవత్వానికి చిహ్నం

**హృదయపూర్వక చాటుకున్న యువకుడు**
**జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆదర్శమంటున్నాడు**
**సునీల్ కుమార్ వలే యువత సేవలో పాల్గొనాలి**





**హసన్పర్తి జై భీమ్ న్యూస్:**

సేవ చేయాలంటే మంచి మనస్తత్వం కలిగి ఉండాలని అలాంటి మనస్తత్వం కలిగిన యువత నేటి దినాల్లో మచ్చుకు కనబడడం లేదనేది ఎంతైతే వాస్తవమో అలాంటి సాధారణ పరిస్థితిలకు విభిన్నంగా తనదైన శైలిలో పత్రికా, టీవీ రంగంలోనే కాకుండా ప్రభుత్వపరంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ. నేర్పిన స్ఫూర్తితో ఒక ప్రైవేట్ ఉద్యోగి షాపర్ స్టాప్ లో పని చేసే ఉద్యోగి సోషల్ వెల్ఫేర్ కి ప్రతి నెల అతనికి తోచిన సహాయం చేస్తూ ఉన్నాడు. ఈ రోజుల్లో కూడా ఇలాంటి వాళ్ళు ఉండడం చాలా ఆశ్చర్యం. ఎందుకంటే చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను ఎలా పోషించాలని అనునిత్యం ఆలోచించే వాళ్లతో పోల్చితే తను చేసి చిన్న సహాయం చాలా గొప్పది. అలాగే తన ఫ్యామిలీని కూడా చూసుకుంటూ తనకొచ్చే చిన్నపాటి వేతనంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అనేది సమాజం గుర్తించదగ్గ విషయం.అతని నాన్న బ్రమ్మ చారి అమ్మ విజయ. చిన్నతనం నుంచి వాళు నేర్పిన క్రమశిక్షణతో ప్రతి నెల తన వంతు సాయంగా ఆకలితో ఉన్నవాళ్లకి అన్నదానం చేస్తూ సమాజానికి తనవంతు కృషి చేస్తూ ఉన్నాడు అతని బిజీ వర్క్ లైఫ్ లో కూడా చేసే చిన్న సహాయం అయినా మనస్ఫూర్తిగా చేస్తున్నాడు.హనుమకొండ జిల్లా హసన్పర్తి గ్రామానికి చెందిన అబ్బోజు సునీల్ కుమార్.

# సొంత మనుషుల కోసం లిక్కర్ పాలసీ

## చంద్రబాబుపై మాజీ మంత్రి చెల్లుబోయిన విమర్శలు

**అమరావతి,ఏప్రిల్ 23(జై భీమ్ న్యూస్):**

తన మనుషులకు లబ్ధి చేకూర్చటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ పాలసీనే మార్చారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ విమర్శించారు. దీని వల్ల సంవత్సరానికి 1100 కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో 5500 కోట్లు- ఖజానాకు నష్ట వచ్చిందని తెలిపారు. చంద్రబాబుకు విచారణ ఎదుర్కొనే ధైర్యం లేదు.. ఎప్పుడూ కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుంటారని ఆరోపించారు. ఇక, లిక్కర్ స్కామ్ అనేది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని మాజీ మంత్రి వేణు గోపాలకృష్ణ వ్యాఖ్యానించారు. అయితే, సీఎం చంద్రబాబు గతంలోనే డిస్టిలరీలకు పెట్టించి లబ్ధి పొందారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. విశాఖ డిస్టిలరీలకు, మాజీ మంత్రి యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు చెందిన డిస్టిలరీలు ఈ కోవకు చెందినవే అని తెలిపారు. ఈ విషయం ప్రజలకు తెలియదని చంద్రబాబు అనుకుంటున్నారు.. ఇక, రాష్ట్రంలో ప్రతి రోజు అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. కానీ, ఈ ప్రభుత్వ ఎక్కడా స్పందించడం లేదని ఆరోపించారు. గతంలోనే టీ-డీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 43 వేల బెల్ట్ షాపులు ఉన్నాయి.. 4,300 పర్మిట్ రూములు ఉండేవి.. దీంతో రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ గా చంద్రబాబు మార్చేశారని విమర్శించారు. ఈ పరిస్థితి నుంచి రాష్ట్ర ప్రజలను వైయస్ జగన్ కాపాడారని అన్నారు.

# కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల క్రమబద్ధీకరణ నాయబద్ధమైనది

**ఐదో రోజుకి చేరిన కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె**



**హన్మకొండ జిల్లా జై భ్భీవమ్ న్యూస్**

గత కొన్ని సంవత్సరాల నుండి యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ న్యాయ సమ్మతమే అని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి వులా ఖాద్రి, పొలిటికల్ సైన్స్ హెడ్ డా. సంకినేనివెంకన్న, ఖమ్మం పి.జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ లు అన్నారు. నేడు కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ల ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె ఐదవ రోజుకి చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీలలో యేండ్లు తరబడి పనిచేస్తూ న్యాక్ గ్రేడ్ సాధించడం లో కాంట్రాక్టు అధ్యాపకలే కీలకంగా పనిచేస్తున్నారని, వేలాది మంది విద్యార్థుల ను తీర్చిదిద్ది నా వారు రెగ్యులరైజేషన్ కు పనికిరారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తక్షణమే యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులతొ మాట్లాడి పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా సాయంత్రము కేయూ రెండవ గేటు దగ్గర కాంట్రాక్ట్ అసిస్టెంట్ చెవిలో పువ్వులు పెట్టుకొని మోకాళ్ళ మీద కూర్చుని కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో హామీ బుట్ట దాఖలు అయినట్లేనా అంటూ తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా . పీ కరుణాకర్ రావు, డా. సాదు రాజేష్ డా. శ్రీధర్ కుమార్ లొాద్,డా. జూల సత్య, డా. ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ, డా. శ్రీనువాష్,సిద్ధార్థ, డా. వీణ,డా. శ్రీదేవి, డా. శ్రీలత,డా. కవిత, డా. సరిత,డా. స్వప్న, డా. కల్పన,డా. వీణ,డా. వాణిశ్రీ, శ్రీజ, దీప్తి డా. పరినఫాతిమా, డా. బ్లేస్సి ప్రియాంక, డా. సుజాత, డా. సునీత , డా. గడ్డం కృష్ణ, తూర్పటి వెంకటేష్, డా. బ్రహ్మం, డా. ప్రసాద్,డా. సాయిచరణ్, డా. మధుకర్,డా. రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల పరిరక్షణకు పాస్టర్ల జేఏసీ

**దళిత క్రైస్తవ ఐక్యవేదిక స్టేట్ బాడీ మీటింగ్**

**సికింద్రాబాద్ (జై భీమ్ న్యూస్)**

దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆర్ మోజస్ ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ వైఎంసిఏ లోని స్టేట్ బాడీ లీడర్స్ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల నిమిత్తం వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఏ విధంగా తీసుకొనివెళ్లాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది ప్రధానంగా దళిత క్రైస్తవ సంఘాలపై జరుగుతున్న అమానుషపు దాడుల పట్ల క్రైస్తవ సంఘాలకు సంఘ కాపరులకు సంఘ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రక్షణ చేకూర్చబడే విధంగా దళిత క్రైస్తవ పాస్టర్ల ఐక్యవేదికలో తీసుకోబడుతున్న నిర్ణయాలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తూ క్రైస్తవ సమాజ రక్షణ కోసం ప్రభుత్వ సహాయం పొందుకునే విధంగా ఐక్యవేదిక సంఘం ముందుకు సాగుతుందని జేఏసీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో గొల్లపల్లి దయానంద్ పి కిరణ్, ఎడ్వర్డ్ సామెల్ బిషప్,ముల్కల భాస్కర్ బిషప్,స్వామి దాస్. జోసెఫ్.ల,సన్నీ కర్ణాకర్ విజయ్ సునీల్ కుమార్, ధర్మేందర్ జార్జ్.ఇజ్రాయిల్.శ్రీధర్లజాన్. ఆలూరి రాజు.తదితరులు పాల్గొనడం జరిగింది.





## చెన్నై టీమ్ లో గెలవాలనే కసి కనిపించడం లేదు

ఐపిఎల్ సీజన్ 2025లో వరుస ఓటములతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)పై ఆ జట్టు మాజీ ఆటగాడు సురేశ్ రైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాడు. చెన్నై ఇలాంటి చెత్త ప్రదర్శన చేస్తుందని తాను ఊహించలేక పోయానన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగానే ఉన్నా వరుస ఓటములు ఎదురు కావడం బాధించే అంశమన్నాడు. ఆటగాళ్లలో గెలవాలనే కసి కనిపించడం లేదన్నాడు. ఏ మ్యాచ్‌లోనూ చెన్నై తన స్థాయికి తగ్గ ఆటను కనబరచలేక పోయిందన్నాడు. కెప్టెన్ మారినా జట్టు ఆట తీరులో ఏమాత్రం మార్పులేదన్నాడు. ఇతర జట్ల ఆటగాళ్లు సర్వం ఒడ్డి పోరాడుతుంటే సన్‌రైజర్స్ టీమ్‌లో అది కొరవడిందన్నాడు. స్టార్ క్రికెటర్లు జట్టులో ఉన్నా పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదన్నాడు. జట్టు యాజమాన్యం కూడా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపక పోవడం బాధగా ఉందన్నాడు. ఇప్పటికైనా చెన్నై ఆటగాళ్ల ఆట తీరులో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైనా పేర్కొన్నాడు.

# రూటు మార్చిన టీమిండియా మాజీ కెప్టెన్



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు. ఇటీవలే ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా తిరిగి నియమితులైన సౌరవ్ గంగూలీకి ఇప్పుడు రూ.125 కోట్లు అందనున్నాయి. అతను తన కొత్త ఒప్పందంతో ఈ డబ్బును పొందనున్నాడు. దీంతో 'దాదాగిరి'ని వదులుకోవలసి వస్తోంది. సౌరవ్ గంగూలీ హోస్ట్ చేసిన బెంగాలీ క్విజ్ షో పేరు 'దాదాగిరి'. ఓ నివేదిక ప్రకారం, గంగూలీ స్టార్ జల్సాతో రూ.125 కోట్ల ఒప్పందంపై సంతకం చేసినట్లు తెలుస్తోంది. బెంగాలీ టెలివిజన్‌లో 'దాదాగిరి' అనే క్విజ్ షోను నిర్వహించిన తర్వాత, సౌరవ్ గంగూలీ బెంగాల్‌లోని ప్రతి ఇంటికి చేరాడు. నివేదిక ప్రకారం, ఇప్పుడు స్టార్ జల్సా అతని ప్రజాదరణను క్యాష్ చేసుకోవాలనుకుంటోంది. ఎందుకంటే, గంగూలీతో 4 సంవత్సరాల ఒప్పందంపై రూ.125 కోట్లకు సంతకం చేసింది. ప్రతిగా, గంగూలీ బిగ్ బాస్ బంగ్లాకు హోస్ట్‌గా వ్యవహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అంతే కాకుండా, ఆ ఛానెల్ కొత్త క్విజ్ షోను కూడా తీసుకురాబోతోందంట. ఈ రెండు షోలు వచ్చే ఏడాది నుంచి ప్రసారం కానున్నాయి. వీటి నిర్మాణ పనులు జులై 2025 నుంచి ప్రారంభమవుతాయి. ఆ నివేదికలో, సౌరవ్ గంగూలీ తన కొత్త ఒప్పందంతో సంతోషంగా ఉన్నానని చెప్పినట్లు పేర్కొన్నారు. స్టార్ జల్సాతో అనుబంధం కలిగి ఉండటం ఆయనకు సంతోషంగా ఉంది. తాను, స్టార్ జల్సా ఇప్పుడు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తామని, ఇది నాన్-ఫిక్షన్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు.క్రికెట్‌కు అతీతంగా ప్రజలతో కనెక్ట్ అవ్వడం తనకు ఎప్పుడూ ఇష్టమని గంగూలీ అన్నారు. స్టార్ జల్సాతో ఈ అవకాశం మరింత లభిస్తుంది. ప్రజలను ప్రభావితం చేసిన నిజ జీవిత కథలను ఎదుర్కొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 2021లో తొలిసారిగా ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ అయ్యాడు. ఈ ఏడాది ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యాడు. 2021 సంవత్సరంలో అనిల్ కుంబ్లే స్థానంలో గంగూలీ ఈ పాత్రలో నియమితులయ్యారు.

# కర్రెగుట్టల్లో టెన్షన్..టెన్షన్

మావోయిస్టుల ఏరివేతలో భాగం గా చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల పోలీస్ బలగా లు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. తెలంగాణ స రిహద్దు ప్రాంతమైన చత్తీస్‌గఢ్ కర్రెగుట్టల్లో మావోయిస్టులు స్థావరాలు ఏర్పరచుకొని పోలీసులను టార్గెట్ చేస్తూ బాంబులు అమర్చినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అటువైపు గిరిజనులు ఎవరూ రాకూడదని మావోయిస్టులు ఇటీవల ఒక లేఖ వి డుదల చేసిన నేపథ్యంలో చత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసు బలగాలు సంయుక్త ఆపరేషన్‌లో 50 వేల మంది పోలీసులు కర్రెగుట్టలను చుట్టుముట్టారు. దీనితో కర్రెగుట్టల అడవిలో భీకరపోరు మొదలైం ది. ములుగు జిల్లా, వాజేడు వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడచూసినా పోలీసులే దర్శనమిస్తున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే మావోయిస్టులకు కేంద్రంగా ఉన్న కర్రెగుట్టలను. అటునుంచి చత్తీస్‌గఢ్ పోలీస్ బలగాలు ఇటువైపు నుంచి తెలంగాణ పోలీస్ చుట్టుముట్టాయి. ఈ నేపథ్యంలో కర్రెగుటల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోనుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇరు రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగలనుంద ని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవైపు కేం ద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2025 సంవత్సరాంతానికల్లా మావోయిస్టులను పూర్తిగా మ ట్టుపెడతామని ప్రకటించిన విషయం విధేయతమే. ఈ నేపథ్యంలోనే పోలీసు బలగాలు సం యుక్త ఆపరేషన్ మొదలు పెట్టినట్లు సమాచారం.



# లక్నోకు ముఖేష్ చెక్

### ఎనిమిది వికెట్ల తేడాతో ఢిల్లీ గెలుపు




ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ ముఖేష్ కుమార్ సంచలన బౌలింగ్‌తో చెలరేగి లక్నో సూపర్‌జెయింట్స్‌ను కట్టడి చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 159పరుగుల నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు 17.5ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ అభిషేక్ పోరెల్(51), కెప్టెన్ కెఎల్ రాహుల్(57నాటౌట్), అక్షర్ పటేల్(34నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. లక్నో బౌలర్ మార్‌క్రమ్‌కు రెండు వికెట్లు దక్కాయి. అంతకుముందు లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్లు అదిరే ఆరంభాన్నిచ్చినా.. మంగళవారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో లక్నో నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(52) అర్ధ సెంచరీకి తోడు.. మిచెల్ మార్ష్(45) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 87పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పవర్ ప్లే తర్వాత పుంజుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్లు లక్నోను కట్టడి చేశారు. ముకేశ్ కుమార్(4/33) ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి లక్నోను దెబ్బకొట్టాడు. అయితే.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుష్ బడోని(36), డేవిడ్ మిల్లర్(14 నాటౌట్)లు డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడారు. ముకేశ్ వేసిన 20వ ఓవర్లో బడోని వరుసగా మూడు ఫోర్లు కొట్టి స్కోర్‌బోర్డును పరుగెత్తించాడు. ఆ తర్వాత మూడు బంతులకు బడోని, పంత్‌ను ముఖేష్ కుమార్ ఔట్ చేశాడు. సొంతగడ్డపై లక్నోసూపర్ జెయింట్స్ శుభారంభాన్ని సద్వినియోగం చేసకోలేకపోయింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు మర్క్‌రమ్-మిచెల్ మార్ష్‌లు చెలరేగి ఆడారు. ముకేశ్, స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీలతో విరుచుకు పడ్డారు. వీళ్లిద్దరి జోరుతో పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 51 పరుగులు వచ్చాయి. లక్నో. 30 బంతుల్లోనే అర్ధ సెంచరీ కొట్టిన మర్క్‌రమ్ జోరు పెంచే క్రమంలో చమీర బౌలింగ్‌లో ఔటయ్యాడు. స్టబ్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 87 వద్ద తొలి వికెట్ కోల్పోయిన లక్నోకు స్టార్క్ డేంజరస్ నికోలస్ పూరన్(9)ను వెనక్కి పంపి మరో షాకిచ్చాడు. ముకేశ్ ఇక తనవంతు అన్నట్లు ఒకే ఓవర్లో అబ్దుల్ సమద్(2), మార్ష్‌ను ఔట్ చేసి లక్నోను దెబ్బతీశాడు. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్గా వచ్చిన ఆయుష్ బడోని, డేవిడ్ మిల్లర్‌లు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. డెత్ ఓవర్లలో ధాటిగా ఆడి స్కోర్ 150 దాటించారు.




# టీ20ల్లోనే చెత్త రికార్డ్..

పాకిస్తాన్ సూపర్ లీగ్ 10వ సీజన్‌లో లాహోర్ ఖలందర్స్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్ ఓ చెత్త రికార్డును సృష్టించాడు. దీనిని జీవితంలో గుర్తుంచుకోవడానికి కూడా ఇష్టపడరు. పీఎల్‌ఎల్ 2025లో భాగంగా 12వ మ్యాచ్ ముల్తాన్ సుల్తాన్స్ వర్సెస్ లాహోర్ ఖలందర్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముల్తాన్ సుల్తాన్స్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ముల్తాన్ జట్టుకు చెందిన యాసిర్ ఖాన్ 44 బంతుల్లో 87 పరుగులతో సత్తా చాటాడు. ఇది కాకుండా, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 17 బంతుల్లో 32 పరుగులు, ఉస్మాన్ ఖాన్ 24 బంతుల్లో 39 పరుగులు సాధించారు. చివరి ఓవర్లలో ఇఫ్తికార్ అహ్మద్ కేవలం 17 బంతుల్లో మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో 40 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 228 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లాహోర్ ఖలందర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే లాహోర్ ఖలందర్స్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్‌ను చిత్తుగా కొట్టేయడం. తన 3 ఓవర్లలో భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. అది ఒక రికార్డుగా మారింది. లాహోర్ ఖలందర్స్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్ తన మూడు ఓవర్లలో 18.00 సగటుతో 54 పరుగులు ఇచ్చాడు. ఇది అతని టీ20 కెరీర్‌లో అత్యధిక ఎకానమీ రేటు. ఇందులో ఫోర్లు, సిక్సర్ల నుంచి 46 పరుగులు ఇచ్చాడు. ఈ సీజన్‌లో అతని ప్రదర్శన గురించి చెప్పాలంటే, అతను 4 మ్యాచ్‌లలో 4 ఇన్నింగ్స్‌లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఈ కాలంలో, అతను 146 పరుగులు సమర్పించుకున్నాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇప్పటివరకు 61 మ్యాచ్‌లు ఆడి, 69 వికెట్లు పడగొట్టాడు హారిస్ రవూఫ్. హారిస్ రవూఫ్ తన వేగంతో ప్రత్యర్థులకు షాకిస్తుంటాడు. ఈ సీజన్‌లో ముల్తాన్ సుల్తాన్స్ తొలి విజయాన్ని సాధించింది. ఆ జట్టు లాహోర్ ఖలందర్స్‌ను 33 పరుగుల తేడాతో ఓడించింది. 228 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన లాహోర్ ఖలందర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనికి ముందు, ముల్తాన్ సుల్తాన్స్ జట్టు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. ఈ విజయం కొంత ఊరటనిచ్చింది. కాగా, లాహోర్ ఖలందర్స్ 4 మ్యాచ్‌ల్లో రెండింటిలో గెలిచి, రెండింటిలో ఓడిపోయింది. పాయింట్ల పట్టిక విషయానికొస్తే, లాహోర్ ఖలందర్స్ 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో మూడవ స్థానంలో ఉంది. కాగా, ముల్తాన్ సుల్తాన్స్ 4 మ్యాచ్‌ల్లో మూడు ఓటములు, ఒక విజయంతో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది.

# ఎ గ్రేడ్‌లో రోహిత్, కోహ్లి

### 34మంది ఆటగాళ్లతో బిసిసిఐ కాంట్రాక్టు




టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) సోమవారం వెల్లడించింది. 2024-25ఏడాదికి బిసిసిఐ ప్రకటించిన కాంట్రాక్ట్ జాబితాలో మొత్తం 34మంది ఆటగాళ్లకు చోటు దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లీ, బుమ్రా, జడేజాకు టాప్ గ్రేడ్‌లో చోటు లభించింది. ఎం గ్రేడ్‌లో నలుగురు, గ్రేడ్-ఎలో ఐదుగురు, గ్రేడ్-బిలో ఐదుగురు ఆటగాళ్లకు చోటు దక్కింది. కేటగిరి-సిలో అత్యధికంగా 19మంది క్రికెటర్లు ఉన్నారు. గత ఏడాది బిసిసిఐ కాంట్రాక్ట్ జాబితాలో చోటు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ కూడా ఈ ఏడాది కాంట్రాక్టు జాబితాలో చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న కారణంగా శ్రేయస్ అయ్యర్‌కు గ్రూప్-బిలో, అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి రంజీట్రోఫీ టోర్నీకి దూరంగా ఉన్న కారణంగా ఇషాన్ కిషన్‌కు గ్రూప్-సిలో చోటు లభించింది. గత ఏడాది గ్రూపు-ఎలో ఉన్న రిషబ్ పంత్, అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల గుడ్‌బై చెప్పిన రవిచంద్రన్ అశ్విన్‌లకు బిసిసిఐ ఈసారి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించలేదు. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలకు గ్రేడ్-సిలో చోటు దక్కింది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మ జులై 2024లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి 17టి20లు ఆడాడు. ఇక నితీశ్ రెడ్డి 2024 అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి ఐదు టెస్టుల్లో 298పరుగులు, నాలుగు టి20ల్లో 80పరుగులు చేశాడు. స్పిన్ సంచలనం వరణ్ చక్రవర్తి 18అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 4వన్డేలు, 12టి20లు ఆడాడు. హర్షిత్ రాణా 2024 నవంబర్‌లో అరంగేట్రం చేసి రెండు టెస్టులు, 5వన్డేలు, 2టి20లు ఆడాడు. ఇక ఆకాశ్ దీప్ జులై 2024లో అరంగేట్రం చేసి 7టెస్టుల్లో 15వికెట్లు పడగొట్టాడు. బిసిసిఐ ఆటగాడికి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించాలంటే ఏడాదిలో 3టెస్టులు, 8వన్డేలు, 10 టి20లో తప్పనిసరిగా ఆడాల్సి ఉంది. అక్టోబర్ 1, 2024 నుంచి సెప్టెంబర్ 30, 2025వరకు బిసిసిఐ నిబంధనల ప్రకారం వీరంతా క్రికెట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# 'సారంగపాణి జాతకం' అందరికీ నచ్చుతుంది



"సారంగపాణి జాతకం' సినిమా గతేడాది చివర్లోనే విడుదల కావాల్సి వుంది. కానీ కాస్త ఆలస్యంగా ఈనెల 25న విడుదల చేస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తర్వాత మళ్లీ వెంటనే 'సారంగపాణి జాతకం' వస్తుండటం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చూపించినట్లుగా కాదు కానీ. నేను కొంతవరకూ జాతకాలు నమ్ముతారు. ఇండిస్టీలో ఏదీ మన కంట్రోల్ ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. బిజినెస్, థియేటర్ల పరంగా అన్నీ లెక్కలేసుకుని ఇప్పుడు వస్తున్నాం. ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ సినిమాలో చూపించాం. కామన్‌మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టుపక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించా. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా' అని కథానాయకుడు ప్రియదర్శి అన్నారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈనెల 25న ఈ సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ప్రియదర్శి మాట్లాడారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్ తదితరులు నటించారు.

# హీరో మహేష్ బాబుకు ఈడీ నోటీసులు



ప్రముఖ సినీ హీరో మహేష్‌బాబుకు ఎన్‌ఫర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 27వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. సాయి సూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసులకు సంబంధించి మహేష్ బాబుకు ఈడీ నోటీసులిచ్చింది. ఆ రెండు సంస్థలకు మహేష్ ప్రచారకర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టడానికి ఆయన ఇన్ఫ్లూయెన్స్ చేశారనే అభియోగం పై ఈడీ ఈ నోటీసులను జారీ చేసింది. మహేష్‌బాబుకు సంస్థలు చెల్లించిన పారితోషికంపై ఈడీ అధికారులు ఆరా తీయనున్నారు. గతంలో సాయిసూర్య డెవలపర్స్ అనే సంస్థకు ప్రచారం చేశారు మహేష్ బాబు. ఆ కంపెనీతో పాటు, దానికి అనుబంధంగా ఉన్న సురానా గ్రూప్ కంపెనీపై తాజాగా ఈడీ దాడులు నిర్వహించింది. అందులో మహేష్ కు ఇచ్చిన మనీ వివరాల్ని గుర్తించింది. వీటిపై ప్రశ్నించేందుకు మహేష్ కు నోటీసులిచ్చింది ఈడీ. తాజా సమాచారం ప్రకారం.. ఈ కంపెనీకి ప్రచారం కల్పించడానికి మహేష్ బాబు 5.9 కోట్ల రూపాయలు తీసుకున్నారని సమాచారం. ఇందులో కొత్త మొత్తాన్ని మహేష్ కు ఆన్ లైన్ ట్రాన్స్ఫర్ చేశారు. దీనిపై ఎలాంటి వివాదం లేదు. మిగతా మొత్తాన్ని క్యాష్ రూపంలో అందించారనీ, దీనిపై ఈడీకి కొన్ని అనుమానాలున్నట్టు తెలుస్తోంది. సాయిసూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఎన్నో అవకతవకలకు పాల్పడినట్టు ఈడీ గుర్తించింది.

# రివ్యూలపై కుండబద్దలుకొట్టిన నాని



టాలీవుడ్లో బాక్సాఫీస్ స్లంప్ వచ్చినపుడల్లా.. నిర్మాతల దృష్టి రివ్యూల మీద పడుతోంది. సినిమాలు దెబ్బ తినడానికి రివ్యూలే కారణమంటూ వాటి మీద పడిపోతున్నారు. ఓటీటీల విప్లవం తర్వాత ప్రేక్షకుల ఆలోచన తీరు మారిపోయి.. థియేటర్లకు రావడం తగ్గిపోయిన మాట వాస్తవం. నిర్మాతలు డిజిటల్ ఆదాయం మీద ఆశతో థియేట్రికల్ రిలీజ్, ఓటీటీ రిలీజ్‌కు మధ్య అంతరాన్ని అంతకంతకూ తగ్గించేస్తున్నారు. ఓటీటీలకు అలవాటు పడ్డ ప్రేక్షకులు థియేటర్లకు అంత తేలిగ్గా కదలట్లేదు. వాళ్లను ఎగ్జైట్ చేసే సినిమా వస్తేనే థియేటర్ల వైపు చూస్తున్నారు. అది కూడా రివ్యూలు, టాక్‌ను బట్టే టికెట్లు కొంటున్నారు. వాస్తవం ఇదైనప్పటికీ.. థియేటర్లు ఖాళీ అవుతుండడానికి రివ్యూలు కారణమంటూ వాటిని ఆపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సినిమా రిలీజైన కొన్ని రోజుల వరకు రివ్యూలు బయటికి రాకుండా నిబంధన తేవాలనే వాదన వినిపిస్తోంది. లేటెస్ట్‌గా కూడా టాలీవుడ్లో దీని మీద ఒక మీటింగ్ జరిగినట్లు చర్చ జరుగుతోంది. ఇలాంటి టైంలో రివ్యూల మీద హీరో కమ్ ప్రొడ్యూసర్ నాని తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పేశాడు. రివ్యూలను ఎవరు ఆపగలరని నాని ఓ ఇంటర్వ్యూలో ప్రశ్నించడం విశేషం. రివ్యూలు కొన్ని రోజులు ఆగడం అన్నది జరగదని నాని స్పష్టం చేశాడు. ఒక రోజు ఆగొచ్చు.. రెండు మూడు రోజులు ఆగొచ్చు కానీ.. రివ్యూలు పూర్తిగా ఆగవని నాని అన్నాడు. మన చిన్నతనంలో అంటే వెంటనే రివ్యూలు బయటికి రావడానికి స్కోప్ లేకపోయిందని.. అందుకు మీడియం లేదని.. కానీ ఇప్పుడు సోషల్ మీడియా కాలంలో రివ్యూలు ఎలా ఆగుతాయని నాని అన్నాడు. ఎవరిని ఆపుతారు.. ఎందుకు ఆపుతారు.. ఎలా ఆపుతారు అని నాని ప్రశ్నించాడు. ఐతే రివ్యూలు రాసే వాళ్లకు నాని ఒక సలహా ఇచ్చాడు. ఫలానా సీన్ లేదా సినిమా మాకు నచ్చలేదు అని చెప్పాలి కానీ.. ఇది ఆడదు అని డిసైడ్ చేయొద్దు అని నాని విన్నవించాడు. సినిమా డిజాస్టర్ అని కూడా తొలి రోజే డిసైడ్ చేయొద్దని.. వారం పది రోజుల పాటు సినిమాను ఎవరూ చూడకపోతే అప్పుడు నిర్ణయించొచ్చని నాని అన్నాడు. ఫేస్‌బుక్‌లో, ట్విట్టర్లో ఎవరో సినిమా చూస్తే తలనొప్పి వచ్చేసిందని అంటుంటారని.. అలా మీడియా కూడా రాస్తోందని.. అది తప్పని నాని అభిప్రాయపడ్డాడు.



# 'వీరమల్లు'కు పవన్ గ్రీన్ సిగ్నల్?

హరిహర వీరమల్లు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో అత్యంత ఆలస్యం అవుతున్న సినిమా. ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసి ఐదేళ్లు దాటింది. ప్రకటించిన కొన్ని నెలలకే షూట్ కూడా మొదలుపెట్టారు. రెండు భాగాలుగా అనుకున్న ఈ చిత్రంలో పార్ట్-1 కూడా పూర్తి కాలేదు. పలుమార్లు షూటింగ్‌కు బ్రేక్ పడింది. మధ్యలో దర్శకుడు కూడా మారాడు. కానీ ఎంతకీ సినిమా విడుదలకు సిద్ధం కావట్లేదు. చివరగా మే 9న రిలీజ్ అన్నారు. కానీ ఆ డేట్ దగ్గర పడుతోంది. సినిమా ఆ రోజు రిలీజయ్యే అవకాశమే కనిపించడం లేదు. ఇంకా ఒక కీలక షెడ్యూల్ చిత్రీకరణ మిగిలి ఉంది. దానికి పవన్ డేట్లు కేటాయించకపోవడంతో సినిమాను వాయిదా వేయడం అనివార్యమైంది.మళ్లీ వాయిదా అనేసరికి.. ఇప్పుడిప్పుడే సినిమా రిలీజ్ కాదని పవన్ అభిమానుల్లో నిరాశ వ్యక్తమైంది. కానీ ఇంతలో మళ్లీ ట్విస్ట్ చోటు చేసుకున్నట్లు తాజా సమాచారం. 'హరిహర వీరమల్లు' కోసం పవన్ కాల్ షీట్స్ కేటాయించాడట. మేలో ఇంకొన్ని రోజుల్లోనే పవన్ షూట్‌కు హాజరు కానున్నాడట. ఆయనో పది రోజులు వరుసగా చిత్రీకరణకు వస్తే బ్యాలెన్స్ షూట్ అంతా అయిపోతుంది. ఐతే పవన్ వచ్చే వరకు ఏదీ గ్యారెంటీ లేదు కాబట్టి కొత్త రిలీజ్ డేట్ ప్రకటించడం లాంటిదేమీ చేయట్లేదు చిత్ర బృందం. పవన్ చిత్రీకరణకు హాజరై గుమ్మడికాయ కొట్టాకే కొత్త డేట్ అనౌన్స్ చేస్తారట. అంతా అనుకున్నట్లుగా జరిగితే మే నెలాఖరులో లేదా జూన్ ప్రథమార్ధంలో 'హరిహర వీరమల్లు' ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముందట. మరోవైపు తన కోసం ఎదురు చూస్తున్న 'ఓజీ' టీంకు కూడా పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలుస్తోంది.

# రంగంలోకి బడా బ్యానర్?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్,- నీల్ మూవీపై అభిమానులతో పాటు సినీ సర్కిల్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ కావడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్ అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టిన ఈ సినిమాలో ఎన్టీఆర్ మంగళవారం నుంచి షూటింగ్‌లో చేరారు. కాగా ఇప్పుడు ఈ చిత్రంలోకి ప్రముఖ నిర్మాణ సంస్థ టి -సిరీస్ కూడా వచ్చి సినిమా కోసం భారీ బడ్జెట్ కేటాయించనుంది. ప్రతిఫలంగా ఈ చిత్రానికి సంబంధించిన నాన్ - థియేట్రికల్ రైట్స్‌తో పాటు ఈ సినిమాలో షేర్ కూడా టి-సిరీస్ తీసుకోనుందట. భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ఎన్టీఆర్ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభించాడు. ఇక ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేయాలని చూస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# అది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. తాజాగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, తల్లిగా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కానీ నేను చేశాను. యాక్షన్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. సినిమాలో అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన ఫలితం వచ్చింది. -ఈ సినిమాలో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని బలంగా చూపించడం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. మంచి సినిమా చేశామనే తృప్తి వందశాతం వుంది. చాలామంది మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. బుధవారం అందరం వెళ్తామని చెబుతున్నారు. దీంతో ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా ఉండబోతోంది. ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు నేను చాలా షాక్ అయ్యాను.



# ప్రవస్థి ఆరోపణలపై సునీత స్పందన



ప్రవస్థి అనే యువ సింగర్.. ఈటీవీలో వచ్చే లెజెండరీ మ్యూజిక్ ప్రోగ్రాం పాడుతా తీయగాలో తనకు జరిగిన అన్యాయంపై తీవ్ర ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. సంగీత దర్శకుడు కీరవాణి, గేయ రచయిత చంద్రబోస్, గాయని సునీత తనపట్ల వివక్ష చూపించారని.. తనను టార్గెట్ చేశారని.. షో నిర్వాహకులు సైతం తనను ఇబ్బంది పెట్టారని ఆమె అనేక ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై ఇప్పుడు సింగర్ సునీత స్పందించింది. ప్రవస్థి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆమె.. లేని పోని విషయాలను ప్రవస్థి తనకు ఆపాదించుకుని ఫీలవుతోందని అన్నారు. ప్రవస్థిని తానెంతో బాగా చూసుకున్నట్లు ఆమె చెప్పారు. ఇంతకీ సునీత.. ప్రవస్థిని ఉద్దేశించి ఏమన్నారంటే..? "ప్రవస్థీ.. బాల్యంలో నేనూ నిన్ను ముద్దు చేశా. ఈ వయసులో అలా చేస్తే బాగుండదు కదా? ఎవరూ బాగా పాడినా మేం లీనమై భావోద్వేగానికి గురవుతుంటాం. నువ్వు అన్ని ఎపిసోడ్స్ చూడలేదనుకుంటా. మా గురించి చర్చించే స్థాయికి వెళ్లినందుకు అసంతృప్తిగా ఉంది. నువ్వు ఎన్నో పోటీల్లో పాల్గొన్నావు కదా? వాటిలో ప్రాసెస్ ఎలా ఉంటుందో నీకు తెలియదా? సంగీతం విషయంలో ఛానళ్లకు పరిమితులుంటాయి. కాబట్టి అన్ని పాటలూ పాడే అవకాశం ఉండదు. రైట్స్ ఉన్నవి మాత్రమే పాడాలి. ప్రేక్షకులకు ఇవన్నీ చెబితే సంతోషిస్తా. ప్రతి విషయానికీ నువ్వు అప్సెట్ అయిపోతావు. అమ్మ స్థానంలో నేను అర్థం చేసుకోగలను. వేరే వాళ్లను నేను ఇష్టపడుతున్నా అంటున్నావు. కానీ నువ్వు తప్ప ఎవ్వరూ నాతో ఆల్బమ్స్‌లో పాడలేదు. నిన్నే నేను ఎందుకు ఎంపిక చేసుకున్నాను? నేను కూడా పెళ్లి వేడుకల్లో పాడుతుంటా. అనిరుధ్ రవిచందర్ సైతం వెడ్డింగ్ ఈవెంట్లలో పాడారు. నువ్వు అక్కడ పాడావని వివక్ష చూపించడం ఏంటి? మీ అమ్మను నువ్వు అన్నందుకు ఫీలయ్యానన్నావు.

# కంటెంట్ బాగుందన్నారు...



ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2కి యునానిమస్ గా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. మూడుకు తక్కువ రేటింగ్స్ దాదాపుగా ఎవరూ ఇవ్వలేదు. అందరూ చాలా బాగుందన్నారు. కట్టి పడేసిందని ప్రశంసలు గుప్పించారు. అక్షయ్ కుమార్ కు చాలా కాలం తర్వాత పెద్ద హిట్టు దొరికిందని ఫ్యాన్స్ సంబరపడ్డారు. తీరా చూస్తే వసూళ్లు మాత్రం ఆ స్థాయిలో లేకపోవడం ట్రేడ్ పండితులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటిదాకా నలభై కోట్ల మార్కు అందుకోవడానికే నానా ప్రయాస పడిన కేసరి 2 ఫైనల్ రన్ అయ్యేలోపు వంద కోట్లను దాటుతుందానేది పెద్ద పజిల్ గా మారింది. ఎందుకంటే కలెక్షన్లలో అనూహ్యమైన పికప్ లేదు.జలియన్ వాలా బాగ్ ఉదంతాన్ని తీసుకుని దాని వెనుక నిజాలను ప్రేక్షకులకు పరిచయం చేసే ప్రయత్నం గొప్పగానే కుదిరింది కానీ సగటు మాస్ ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ లేకపోవడంతో కేసరి 2 ప్రభావం మల్టీప్లెక్సుల్లోనే ఎక్కువ కనిపించింది. సింగల్ స్క్రీన్లలో కలెక్షన్లు ఆశాజనకంగా లేవని బయ్యర్లు వాపోతున్నారు. ఛావా, పుష్ప 2 అంత కాకపోయినా కనీసం వాటిలో సగం పెర్ఫార్మ్ చేసినా కేసరి 2ని బ్లాక్ బస్టర్ కింద లెక్కేసుకోవచ్చు. నూటా యాభై కోట్ల బడ్జెట్ కు బ్రేక్ ఈవెన్ కావాలంటే కనీసం వంద కోట్ల షేర్ రావాలి. అది జరగాలంటే స్త్రీ 2 లాగా రోజు రోజుకు బాక్సాఫీస్ గ్రాఫ్ పెరుగుతూ పోవాలి. ఇది అక్షయ్ కుమార్ బ్యాడ్ లక్కని చెప్పాలి. బాలేని సినిమా ఆడకపోతే ఇబ్బంది లేదు. కానీ అందరూ మెచ్చుకున్నవి సైతం ఇలా ఎదురీదుతూ ఉంటే ఆందోళన కలుగుతుందిగా. ప్రమోషన్లు ఆశించిన స్థాయిలో చేయకపోవడం ఓపెనింగ్స్ మీద కొంత ప్రభావం చూపించింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM